# సంఘము

## The Church

**పాఠ్యోద్దేశము:** క్రీస్తు శరీరమునందు పనిచేయడానికి సంఘములో వివిధ క్రైస్తవుల వ్యక్తిగత తలాంతులు ఏ విధముగా కలిసి పనిచేయుటకు తీసుకు రాబడతాయో తెలియజేయుట.

**లేఖనము :** రోమా 12:3-8.

## పాఠము

రోమా 16:16లో అపొస్తలుడైన పౌలు చెప్పిన క్రీస్తు సంఘము ఒకప్పుడు సాతాను అంధకార రాజ్యములో ఉండిన ప్రజల గుంపు. వారు యేసుక్రీస్తు సువార్త చేత సాతాను రాజ్యములోనుండి "బయటికి పిలువబడ్డారు" (రోమా 1:16; అపొ. కార్య. 20:25). సంఘమును శుభవార్తతో పిలిచిన యేసు క్రీస్తుతో అది గుర్తించబడింది (ఎఫెసీ. 1:22,23). గ్రీకు పదము "ఎక్లెసియా" (ekklesia) నుండి "సంఘము"తర్జుమాచేయ బడింది. అక్షరార్థముగా దీని అర్థం ఏమిటంటే "బయటకు పిలువబడినది" వారు "క్రీస్తునందు" అనే రాజ్యంలో నివాసముండి వ్యక్తిగతంగా క్రైస్తవులుగాను పరిశుద్ధులుగాను తెలియబడ్డారు (అపొ. కార్య. 11:26; రోమా 1:7).

ఎఫెసీ పత్రిక ఒకటవ అధ్యాయంలో రాజ్యము అనేది పలుసార్లు "క్రీస్తునందు"గా గుర్తించబడింది, అది యేసుక్రీస్తు తన తండ్రి రాజ్యముపై పరిపాలించే చోటు (యోహాను 18:36; హెబ్రీ. 1:8). యేసు భూమి మీద నుండినప్పుడు తన తండ్రి రాజ్యమును ప్రకటించాడు (లూకా 4:43). పౌలు సువార్తను ప్రకటించిన ప్రతి చోట దేవుని రాజ్యాన్ని ప్రకటించాడు (అపొ. కార్య. 19:8; 20:25). వర్తమానమును అర్థం చేసుకొని విశ్వాసము చేత జీవించుటకు కోరుకొనినవారు దేవుని రాజ్యములోనికి బదిలీచేయబడ్డారు. (కొలొస్స. 1:13, 14). రాజ్యంలోనికి ఎలా ప్రవేశించాలో బోధించిన ఉపదేశ క్రమానికి వారు విధేయులైయున్నారు (రోమా 6:17).

రాజ్య వర్తమానము మరియు పాపులందరిని ఈ రాజ్యంలో విందు చేయడానికి పిలువడము **సువార్తయే** (లూకా 14:15; రోమా 1:6). సాతాను అంధకార రాజ్యము నుండి మానవాళిని రక్షించుటకు కేవలం ఈ సువార్తకు మాత్రమే శక్తి ఉన్నది (గలతీ. 1:6-9; అపొ. కార్య. 4:12). దేవుని యొక్క మరియు క్రీస్తు యొక్క రాజ్యము పైని అధికారము మరియు పరిపాలన అంతయు యేసుకు తన తండ్రి చేత ఇవ్వబడింది (ఎఫెసీ. 5:5). ఈ విధంగా సంఘము యొక్క బైబిలు దృక్పథాన్ని మనం అర్థం చేసుకొనగలము. ఈ విధంగా సంఘానికి శిరస్సు యేసేనని మరియు క్రైస్తవులు ఆయన శరీరమైయున్నారని మనం అర్థం చేసుకుంటాము. మొదట దేవుని రాజ్యమును ప్రకటించకుండా మరియు సాతాను రాజ్య ఉనికిని గ్రహించకుండా బైబిలు పరంగా సంఘాన్ని గూర్చి మాట్లాడటం సాధ్యం కాదు (అపొ. కార్య. 26:18). క్రీస్తు సంఘమును మనం కనుగొను "పెద్ద చిత్రమే" ఈ రాజ్యము.

చాలా సమాజములున్నాయి; అయిననూ సముదాయంగా పౌలు వాటిని క్రీస్తు సంఘాలుగాను లేదా క్రీస్తు నందు దేవుని సంఘాలుగాను గుర్తించాడు (రోమా 16:16; 1 థెస్స. 2:14). అపొస్తలుల కార్యములు మరియు పత్రికల అభ్యాసము పెద్దల క్రింద ఒక్క నాయకత్వములో వ్యక్తిగత క్రైస్తవులందరూ ఎలా కలిసి కూడుకొన్నారో బయలుపరుస్తుంది (అపొ. కార్య. 14:23; 20:28). బృందము లేదా సమాజము ఒక సంఘముగా సూచించబడింది (రోమా 16:1). ఇది ఒక క్రైస్తవుల గుంపుకు పేరు కాదు. క్రైస్తవులను సాతాను రాజ్యములో నుండి దేవుని రాజ్యము యొక్క క్రీస్తు నిర్వాహకత్వములోనికి పిలిచిన వానిని ఇది చూపిస్తుంది. క్రొత్త నిబంధన ద్వారా ఆత్మీయ ఆశీర్వాదములన్నియు అందుబాటులోకి తెచ్చిన క్రీస్తు సువార్త చేతను మరియు ఆ ఆశీర్వాదములన్నియు ఉన్న క్రీస్తులోనికి వారు పిలువబడ్డారు (ఎఫెసీ.1:3; 2:6; హెబ్రీ. 8:10-12).

మన పాఠం యొక్క వాక్య భాగంలో, ప్రతి సంఘము భౌతిక శరీరానికి సమానంగా ఒక అవయవమువలె పనిచేయాలని హెచ్చరించబడింది. "అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవముల మైయున్నాము" (రోమా 12:5). శిరస్సుకు సంబంధించి సంఘము సాన్నిహిత్యంగా పనిచేయుటకు ఎలా ఆశించబడిందో శరీర దృక్పథం మనకు చెప్తుంది. "సంఘమైన" శరీరానికి యేసుక్రీస్తు శిరస్సైయున్నాడు (కొలొస్స. 1:18). రెండు పదాలు ఒకే విధమైన ప్రజల గుంపును సూచిస్తాయి కాని వ్యత్యాసమైన అన్వయింపు ఉంటుంది. క్రైస్తవులు "బయటికి పిలువబడినవారు." కాని మనం పిలువబడిన ప్రజల గుంపుకంటే ఎక్కువ వారము. మనము క్రీస్తు శరీరమైయున్నాము.

వ్యత్యాసము ఏమిటి? అపొస్తలుడైన పౌలు రోమా 12:5లో "ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమైయున్నాము" అని చెప్పుట చేత మనకు జవాబిచ్చాడు. మనం క్రీస్తు సంఘసభ్యుల కంటే ఎక్కువ వారమైయున్నాము. మనము ఒకరికొకరము అవయవములైయున్నాము. ఈ మాట సాధారణంగా లౌకిక వ్యవస్థలకు అన్వయించ బడదు. సంఘములో జీవించువారి యొక్క ముఖాముఖి ఉంటుంది. ఈ అంతర్గత సంబంధము శరీరానికి కొంత సమకూరుస్తుంది, అది ఒక వేళ ఒక వ్యక్తి శరీరం కావచ్చు లేదా ఒక సంఘము కావచ్చు. క్రీస్తు శరీరములో ప్రేమ అనేది ఫలితము.

*ప్రేమ గలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము. ఆయన శిరస్సయియున్నాడు, ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలో నున్న ప్రతి*

*అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలు వలన గలిగిన బలము చేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది. ఎఫెసీ. 4:15, 16.*

“ప్రతి కీలు వలన గలిగిన బలముచేత” అనే మాటను గమనించుము. ఈ కలిగేది ఏమిటి? శిరస్సుగా క్రీస్తును కలిగియుండి ఆయనతో పాటు మనం శరీరమువలె పనిచేసినప్పుడు సంఘ సభ్యుల చేత ప్రేమ సరఫరా అవుతుంది. క్రైస్తవులు ప్రేమగా మారు విధానమే ప్రేమ సాధకమైయున్నది. ప్రేమ మన “స్వభావము”లో ఒక భాగముగా మారును. ఒక శరీరమువలె పనిచేయని సంఘము ప్రతీకీలు వలన కలిగే దానిని ఆనందించదు. ఒక సంఘము క్రీస్తు యొక్క ఆత్మీయ శరీరమువలె కాకుండా ఊరకనే ఒక వ్యవస్థవలె పని చేసినప్పుడు, సాధారణంగా సభ్యులు “ఒకరికి ఒకరు ఒకేవిధమైన సంరక్షణ” ను కలిగియుండరు. యేసు తన శరీరము విభజించబడాలని కోరడు.

*అయితే శరీరములో వివాదము లేక, అవయవములు ఒక దానినొకటి యేకముగా పరామర్శించు లాగున, దేవుడు తక్కువ దానికే యెక్కువ ఘనత కలుగజేసి, శరీరమును అమర్చియున్నాడు. కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితో కూడ శ్రమపడును; ఒక అవయవయము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితో కూడ సంతోషించును. అటువలె, మీరు క్రీస్తు యొక్క శరీరమైయుండి వేరువేరుగా అవయవములై యున్నారు. 1 కొరింథీ. 12:25-27.*

క్రీస్తు సంఘము అనగా ప్రతి “కీలు” వలన సరఫరా చేయబడుతూ కూడినదియే (1 పేతురు 4:10). మనము డైరెక్టర్స్ బోర్డు వలన కూడుకోము. అలాగే మనము ఆవేశపూరితమైన పరిశుద్ధుని వలన గాని లేదా తలాంతుతో కూడి ప్రసంగము చేయగల వ్యక్తి వలనగాని కూడుకోము (1 కొరింథీ. 2:4,5; 12:3). క్రీస్తు సంఘము ఎప్పుడైతే క్రీస్తు శరీరమువలె పనిచేస్తుందో, అప్పుడు ప్రతి సభ్యునితో యేసు స్వభావము వృద్ధి చెందబడుతుంది; అలాగే సంఘములో కూడ వృద్ధి చెందబడుతుంది. సంఘ రూపము నిజంగా క్రీస్తు శరీరమైయున్నది, మరియు క్రీస్తే శిరస్సైయున్నాడు. కాబట్టి, “శరీరము” అనే పదము యొక్క వాడకము ఏదో కేవలం సంఘము పని చేసే తీరును చూపించడానికి ఉదాహరణ మాత్రమే కాదు, కాని ఈ లోకంలో క్రీస్తు శరీరమనే వాస్తవికతలో సంఘమున్నది.

ఆత్మీయంగా, మనం క్రీస్తు శరీరమైయున్నాం మరియు ఆయన మనకు శిరస్సైయున్నాడు. మనము ఒకనికి ఒకరము అవయవములైయున్నాము. మనం కలిసి ఆనందిస్తాం, కలిసి దుఃఖిస్తాం. ఒక సభ్యుడు ఆనందించినప్పుడు గాని బాధపడినప్పుడు గాని శరీరమంతయు ఆ వ్యక్తితో పాటు ఆనందిస్తుంది లేదా బాధపడుతుంది. మనం వాటిని చేయవలసియున్నాము కాబట్టి వాటిని మనం చేయడం లేదు, కాని మనం నిజమైన ఆత్మీయ శరీరము యొక్క అవయవములైయున్నాము.

క్రైస్తవుడు రూపాంతరము చెందే సమయంలో ఇది అతని క్రొత్త ఆలోచనా విధానంలో భాగము. ఇది యేసు కోసం పరిశుద్ధాత్ముని చేత నడిపించబడిన మన ఆత్మీయ పరిశుద్ధ కార్యక్రమం (2 థెస్స. 2:13, 14).

దేవుని చిత్తము ఉత్తమమును, అనుకూలమును మరియు సంపూర్ణమైనదని ఋజువు చేయడానికి, ప్రతి సభ్యుడు చక్కటి తీర్పును కలిగియుండాలి. వ్యక్తిగతంగా, నేను క్రీస్తు యొక్క ఈ గొప్ప శరీరమందలి ఒక అవయవము వలె ఉండు పాత్రను స్వీకరించాల్సిన అవసరత ఉంది. నేను ఈ పాత్రను స్వీకరించినప్పుడు, నా సామర్ధ్యము కొలది నేను పని చేస్తాను. నా గురించి నేను ఆలోచించవలసిన దాని కంటె ఎక్కువగా హెచ్చించుకొంటూ ఆలోచించకూడదు. నా గురించి నేను ఎక్కువగా ఆలోచించాలి, కాని నేను ఆలోచించవలసిన దానికంటే ఎక్కువ ఆలోచించకూడదు. విభజించే వరుస ఎక్కడ ఉంది? మన వాక్య భాగంలో పేర్కొనబడిన పలు పద్ధతులలో ఒక పద్ధతిని బట్టి నేను సేవ చేయుటకు సామర్థ్యమును కలిగియున్నానని నేను గుర్తించాను. అయినను, ఈ కర్తవ్యాలను ప్రదర్శించడానికున్న నా శక్తి నా స్వంత విశ్వాసము మరియు సామర్ధ్యమునకు నేరుగా సరిపోతుంది. కాబట్టి, చక్కటి తీర్పును కలిగి యుండటమంటే నేను సేవ చేయుటకు సామర్ధ్యమను కలిగి యున్నానని గుర్తించుటయే, కాని ఈ సేవ చేయడానికి నాకున్న బలము యొక్క మూలము దేవుని యొద్ద నుండే వస్తుంది. రోమా 12:3 చూడుము.

*ఎందుకనగా నీకు ఆధిక్యము కలుగ జేయువాడెవడు? నీకు కలిగిన వాటిలో పరుని వలన నీవు పొందనిది ఏది? పొందియుండియు పొందినట్టు నీవు అతిశయింపనేల? 1 కొరింథీ. 4:7*

కొరింథీ సంఘము తన శక్తి యొక్క మూలాన్ని గుర్తించడానికి ప్రోత్సహించ బడింది. “క్రీస్తునందు” మనమేమైయున్నామో దానిని చేసింది దేవుని ఆశీర్వాదముల యందున్న మన విశ్వాసమేనని మనం గుర్తించినప్పుడు అతిశయము తీసివేయ బడుతుంది. దేవుడు సంఘాన్ని నిర్వహించే విధానంలో దైవ జ్ఞానము బయలుపరచ బడుతుంది.

*మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటి కంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తు యేసుమూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక. ఆమేన్ ఎఫెసీ. 3:20, 21.*

సంఘము అనేకమైన వాటిని సంపూర్తి చేయడానికి రూపొందించబడింది, దేవుడు మహిమ పరచబడుచున్నాడు. లోకము సువార్తీకరణ చెందుతుంది. ఆయన జ్ఞానము మరియు మర్మములు బయలుపరచబడుచున్నవి (ఎఫెసీ. 3:10).

## చర్చకోసం ప్రశ్నలు

1. బైబిలులో "సంఘము" అనే పదము ఎలా వాడబడిందో అర్థం చేసుకోవడానికి అపొ. కార్య. 26:18 ఎందుకని ప్రాముఖ్యము?
2. "క్రీస్తునందు" అనే పదజాలము క్రీస్తు సంఘానికి మరియు క్రీస్తు రాజ్యానికి సంబంధించినదైయుండగా దానిని వివరించుము.
3. ఒక పాపి సంఘ సభ్యునిగా ఎలా స్వీకరించబడతాడు మరియు అదే సమయంలో అతడు ఎలా దేవుని రాజ్యంలోనికి బదిలీ అవుతాడో వివరించుము.
4. అపొస్తలుడైన పౌలు యేసుక్రీస్తు సువార్తను ప్రకటించినప్పుడు ఎల్లప్పుడూ తన సువార్తలో ఉండే అంశమేమిటి?
5. క్రీస్తు సంఘములు వివిధమైనవి రూపొందింపబడియుండగా ఏ విధమైన నాయకత్వము యేసు చేత నియమింపబడింది?
6. ఏ భావములో "క్రీస్తు సంఘము" అనే పదజాలం సరియైన పేరు కాదు?
7. సంఘము క్రీస్తు శరీరముగా పనిచేయు విధానంలో ఆత్మీయ మరియు భౌతిక ప్రయోజనము ఏమిటి?
8. క్రీస్తు శరీరము వలె ఉన్న సంఘ దృక్పథము వ్యక్తిగత సంఘానికి ఎక్కువ అన్వయింపబడుతుందా లేదా సముదాయంగా నున్న సంఘాలకు అన్వయింపడు తుందా?
9. ఒకవేళ సంఘము ఒక వ్యవస్థగా పనిచేస్తే కోల్పోయే అంశము ఏమిటి?
10. యేసు సంఘ సభ్యుల శరీరానికి శిరస్సు అయితే శరీరమంతటిని కలిపేది ఏమిటి?
11. లోకంలో మనం ఎదుర్కొనే మత విభజనతో దేవుడు సంతోషంగా ఉన్నాడని తలంచడం సరియైనదేనా?
12. రాజ్యంలోనికి బదిలీ అయిన ప్రతి వ్యక్తి యొక్క వ్యక్తిగత బాధ్యత ఏమిటి.?